కర్నూలు | నంద్యాల
వార్త
4 జనవరి 2026 ఆదివారం పేజీలు 4


## ఉల్లి రైతులకు అండగా సీఎం చంద్రబాబు నాయుడు : మంత్రి టీజీ భరత్



కర్నూలు హాస్పిటల్ జనవరి 3 ప్రభాతవార్త

కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పందించి వారికి అండగా నిలిచారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కోడుమూరులో ఉల్లి రైతులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుతో కలిసి పాల్గొన్న ఆయన, హెక్టారుకు రూ.50 వేల చొప్పున ప్రభుత్వం సహాయం అందిస్తోందని తెలిపారు. ఉల్లి ధరల వల్ల రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో రైతులను నిర్లక్ష్యం చేశారని విమర్శించిన మంత్రి, ప్రస్తుతం రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లో దేశ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయని, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందని తెలిపారు.

# ఉల్లి రైతులకు ఊరటిచ్చిన.. కూటమి ప్రభుత్వం..!

- ఇబ్బందులను చూసి ఆదుకున్న.. చంద్రన్న
- బటన్ నొక్కి పరిహారం చెల్లింపు
- ఐదేళ్లల్లో రైతుల జీవితాలను వైసీపీ... భ్రష్టుపట్టించింది
- మంత్రి అచ్చెనాయుడు






కోడుమూరు, జనవరి 3, ప్రభాతవార్త : ఆకాల వర్షాలకు చితికి పోయిన అన్నదాత ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకుందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రా ష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల మూలంగా భారీ ఎత్తున నష్ట పోయిన ఉల్లి రైతులకు పరిహారం చెల్లించే కార్యక్రమాన్ని శనివారం కోడుమూరులో నిర్వహించారు. ఈ వానలకు అధిక శాతం కర్నూలు జిల్లాల్లోనే అధికంగా ఉల్లి రైతులు నష్ట పోవడంతో ఆ పరిహారం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి రైతులు భారీ స్థాయిలో తరలొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి అధ్యక్షులుగా వ్యవహారించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి అచ్చెనాయుడు ప్రసంగించారు. గత ఐదేళ్ల వైసీపీ హయంలో రైతుల జీవితాలను భ్రష్టుపట్టించారని విమర్శించారు. ఒక్క రైతులనే గాక అన్ని రంగాలను అదోగతి పాలు చేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాల మూలంగా అన్నదాతకు పెద్దఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. ఈ వానలకు అధిక శాతం ఉల్లి పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని వారి కష్టాలపై స్పందించి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఆదుకునేందకు ముందుకొచ్చారన్నారు. ఈ మేరకు తక్షణమే...



• వివరాలు 2లో

## వైభవంగా.. అంబా భవాని దేవి.. రథోత్సవం.!

అర్లబండ(కోసిగి), జనవరి 3, ప్రభాతవార్త : కోసిగి మండల పరిధిలోని అర్లబండ గ్రామంలో శనివారం సాయంత్రం బగళాంబదేవి(అంబాభవాని) రథోత్సవం కన్నుల పండువగా జరిగింది.. ఉదయం నుండే మఠం పీఠాధిపతులు శ్రీ మఠ్రిస్వామి తాత, అంబాభవాని అమ్మ వారికి క్షీరాభిషేకం, జలాభిషేకం చేసి ఆకుపూజతో నైవేద్యం అర్చన నిర్వహించి భక్తులకు అన్నదానం చేసారు. సాయంత్రం ప్రజలు, భక్తులు, జయ జయ ధ్వనులు పలుకుతుండగా వెండికొండ దిగువ ప్రాంతంలో ఉన్న తేరు మైదానంలో రథోత్సవం కొనసాగింది. ఈ సందర్భంగా కోసిగి ప్రజలే కాక, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్దలతో కొలిచారు. అంతకు ముందుగా మధ్యాహ్నం మండల వైకాపా ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి, నాయకులు ఎంపీపీ లవకుశ ఈరన్న, నాడుగేని నాగరాజు, బుల్లి నరసింహులు, దొడ్డి నరసన్న, కాల్వ లక్ష్మయ్య, రజితాద్రిపై ఉన్న అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి మఠ్రిస్వామి తాత వారిని అక్షింతలతో దీవించి ఆశీస్సులిచ్చారు..అలాగే మాజీ సర్పంచ్ గౌళ్ల పక్కిరమ్మ, వైకాపా గ్రామ నాయకులు గౌళ్ల పరుశురామ్, కాసీమ్, వైకాపా నాయకులకు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.. ఈ రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి పోలీసు బందోబస్తును నిర్వహించారు..



## ప్రభుత్వంపై ప్రారంభమైన ప్రజా వ్యతిరేకత

- టీడీపీ నుండి వైఎస్సార్‌సీపీలోకి వలసలు
- మాజీ మంత్రి బుగ్గన



బేతంచెర్ల, జనవరి 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత ప్రారంభమై వైయస్ జగన్‌పై ఉన్న నమ్మకంతో వైసీపీలోకి వలసలు ప్రారంభమయ్యాయని మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎంబాయి గ్రామానికి చెందిన ఐదుమంది టీడీపీ నాయకులు సర్పంచ్ యుగంధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ బోగేశ్వరప్పల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి వచ్చేందుకు ముందుకు రావడంతో మాజీ ఆర్థిక మంత్రి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన బొక్కల రామకృష్ణ, నాగన్న, కృష్ణ, మాబు, తిరుపాలు పార్టీలో చేరారు. వీరినుద్దేశించి మాజీ మంత్రి బుగ్గన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలం కావడంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకంతో టీడీపీ నుండి వైఎస్సార్‌సీపీలోకి వలసలు ప్రారంభమయ్యాయన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు అన్నిరకాలుగా అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- కృషి, పట్టుదల, తపనతోనే విజయ శిఖరాలకు చేరుకోవచ్చు - జిల్లా కలెక్టర్

నంద్యాల, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధిః విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిరే ్ధశించుకొని కృషి, పట్టుదల, నేర్చుకోవాలనే తపనతో ముందకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని మోడల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించి వందరోజుల ప్రణాళికలో భాగంగా పదవతరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను స్వయంగా పరిశీలించి, పాఠ్యాంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలిసి పాఠ్యాంశాలను చదివించి వారి అభ్యాసనస్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు విద్యార్థులకు అందజేశారు. జిల్లాలోని 281 పాఠశాలల్లో పదవతరగతి ఉత్తీర్ణతశాతాన్ని పెంచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా అని ్నపాఠశాలలకు అన్నిశాఖల అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే జిలా ్లస్థాయి సె ్పల్‌బి పోటీల్లో



ప్రథమస్థానంలో నిలిచిన ఆదర్శపాఠశాల విద్యార్థులు లోకేష్, షారాలను మెమోంటో ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో డిఈవో జనార ్ధన్‌రెడ్డి, ఎస్ఎస్ఏ పీవో నిత్యానందరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ పిఎన్

## దళారులను నమ్మి.. మోసపోవద్దు

ప్యాపిలి జనవరి3ప్రభాతవార్త: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కోరారు. పట్టణంలో ఏపీ మార్క్‌ఫెడ్ శనివారం నిర్వహించిన కందుల కొనుగోలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ రైతులు పండించిన కందులకు క్వింటాలుకు రూ. 8,000 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ఉత్పత్తులను విక్రయించు కోవాలని సూచించారు. భవిష్యత్తులో రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలోడిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, రాజా నారాయణ మూర్తి, ఖాజాపిరా,



మెట్టుపల్లి సుదర్శన్, శ్రీనివాసులు, ఎస్ కే.వలీ, తదితరులు పాల్గొన్నారు...

## ఆధ్యాత్మిక ప్రవచనాలతోనే .. మార్గదర్శకం..!

: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ఎం పి బస్తిపాటి నాగరాజు.

కర్నూలు సీటీ జనవరి 3 ప్రభాతవార్త : నేటి పోటీ ప్రపంచంలో తప్పుదారి పడుతున్నటువంటి యువతను సన్మార్గంలోకి తీసుకురావడానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు మార్గదర్శకంగా నిలుస్తాయని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. స్థానిక ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు ప్రముఖ ప్రవచనకర్త శ్రీ శ్రీ శ్రీ మద్దిపర్తి పద్మాకర్ గారి 403 వ శ్రీ మద్ భాగవత సప్తాహం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ నాగరాజు మాట్లాడుతూ పిల్లలకు, యువతకు చిన్న వయసు నుంచే ఆధ్యాత్మిక చింతన ఆధ్యాత్మిక అలవాట్లు నేర్పించగలిగితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసిన వారమవుతమన్నారు. ఎక్కువ చోట్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు 60 ఏళ్లు పైబడిన వారు వస్తుంటారని అటువంటి వారి కన్నా యువత ఎక్కువగా ఇటువంటి ప్రవచనాలు వినడానికి వస్తే వారి జ్ఞానం పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పద్మాకర్ స్వామి వారు కర్నూలుకు రావడం కర్నూలు నేల అదృష్టమని, ఆయన శిష్యులు ఎంతోమంది శిధిలావస్థకు చేరుకున్న ఆలయాలను జీర్ణోదరణ చేశారన్నారు. పాడుబడిన ఆలయాలకు జీర్ణోదరణకు మనం 25 శాతం నిధులు పెడితే 75 నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. మన ప్రాంతంలో ఎక్కడ జీర్ణోదరణకు అవసరమైన దేవాలయాలను గుర్తిస్తే మంత్రి భరత్ ద్వారా నిధులు విడుదల చేయిస్తానని టీజీ వెంకటేష్ తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలు అటువంటి దేవాలయాలను గుర్తించి సరైన ప్రణాళిక తీసుకుని ముందుకు రావాలని ఆయన కోరారు. స్వామీజీ ప్రవచనాల కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి పబ్లిసిటీ లేకపోయినా ఇంత మంది జనం రావడం ప్రజల్లో పెరుగుతున్న ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు. వారం రోజులపాటు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం టీజీ వెంకటేష్ నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం..

: కర్నూలు ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ .



కర్నూలు జనవరి 03 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, డిఐజి , కర్నూలు ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



## స్వచ్ఛ కర్నూలు జిల్లా లక్ష్యం..!

: జనవరి 1 నుంచి 10 వరకు స్పెషల్ డ్రైవ్
: 8 మేజర్ పంచాయతీలకు ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోల పంపిణీ

కర్నూలు, జనవరి 3, ప్రభాతవార్త : స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ద్వారా స్వచ్ఛ కర్నూలు జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో జనవరి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 8 మేజర్ పంచాయతీలకు కేటాయించిన ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలను పంపిణీ చేశారు. కోసిగి, కౌతాలం, హోలగుంద, ఓర్వకల్లు, ఆదోని, మంత్రాలయము, పత్తికొండ, కోడుమూరు పంచాయతీలకు చెందిన ఆటోలకు జెండా ఊపి ప్రారంభించి, ఆటో లైసెన్సులను సంబంధిత పంచాయతీలకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 10వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక



డ్రైవ్‌లో చెత్త దిబ్బల తొలగింపు, ప్లాస్టిక్ వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తరలింపు, గ్రామాల శుభ్రపరిచే చర్యలు, డ్రైన్ల శుభ్రత, ప్రధాన రహదారుల వెంట చెత్త మరియు ప్లాస్టిక్ తొలగింపు కోసం డోజర్లు, జేసీబీల వినియోగం, మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఆయిల్ బాల్స్ ఉపయోగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, ప్రస్తుతం అందిన 8 ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలతో పాటు త్వరలో మరో 30 వరకు ఆటోలు జిల్లాకు రానున్నాయని తెలిపారు. కర్నూలు జిల్లాలోని 484 గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు 428 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్మించగా, మిగతా 56 కేంద్రాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. ప్రతి రోజు ఇంటింటి నుంచి వ్యర్థాలను క్లాప్ మిత్రలు రవాణా వాహనాల ద్వారా సేకరిస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా 1250 క్లాప్ మిత్రలు, 350 షెడ్ మిత్రలు, 321 పంచాయతీ శానిటేషన్ వర్కర్లు, 1294 పుష్ కార్ట్స్, 203 ట్రాక్టర్లు, 149 ట్రైసైకిల్స్ సహకారంతో స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్తకు ప్రత్యేక స్థానం..!

: వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

ఎమ్మిగనూరు క్రైం, జనవరి 03, ప్రభాతవార్త : వార్త దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం పొందుతుందని సునిత నర్సింగ్ హోం వైద్యురాలు డాక్టర్ సునిత అన్నారు. ఇవాళ వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. వార్త దినపత్రిక ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రజాగొంతుకై నిలుస్తున్న వార్త దినపత్రిక అన్ని వర్గాలకు అండగా నిలబడుతూ, సమస్యలను వార్తలుగా ప్రచురిస్తుందన్నారు. వార్త దినపత్రిక అంటే తమకు ఎనలేని గౌరవమని, ఆ క్రమంలో క్యాలెండర్ తమ చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు.



## హనుమాన్ సుందర కాండ పారాయణంలో పాల్గొన్న.. ఎమ్మెల్యే కోట్ల దంపతులు

డోన్ రూరల్ జనవరి 3 ప్రభాతవార్త : డోన్ నియోజకవర్గంలోని ప్రజలు 2026 సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు అన్నారు. శనివారము రెండు రోజు హనుమాన్ సుందరకాండ పారాయణం కార్యక్రమంలో పాల్గొని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ ప్రజలు మండల ప్రజలు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ సుందర కాండ పారాయణం పూజా కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు హనుమాన్ సుందరకాండ పారాయణం వచ్చిన ప్రజలకు దేవుని ప్రసాదములు పంపిణీ చేస్తున్నారు రాత్రి సమయంలో కాబట్టి వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు కూడా నిర్వహించారు హనుమాన్ సుందరకాండ పారాయణం పూజిస్తే ప్రజలు సంతోషంగా ఉండాలని కోట్ల దంపతులు మనసారా కోరుతూ వచ్చిన భక్తులతో మమేకమై భక్తుల మధ్యలోనే సుజాతమ్మ కూర్చొని అందరితో కలిసి మెలసి పూజలు ప్రశాంతంగా నిర్వహించారు పురోహితులు హనుమాన్ సుందరకాండ పారాయణం కార్యక్రమంలో ఎంతో అద్భుతంగా వచ్చిన



ప్రజలకు దైవభక్తి పాటలను పాడి అందర్నీ ఆకట్టుకున్నారు వచ్చిన భక్తులకు ప్రసాదములు పురోహితులే చేతుల మీదుగానే అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొని దేవుడు ఆశీస్సులు పొందారు

# ఉపాధి వేతనాల కోసం ఎదురుచూపులు..

**: ఆరు నెలలుగా ఉపాధి కూలీలకు అందని వేతనాలు : ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించిన కూలీలు : ఉపాధి కూలీల ఆకలి కేకలు : పట్టించుకోని అధికారులు**



**హాలహర్వి, జనవరి 3, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల వలసల నివారణ కోసం ఉపాధి హామీ పథకం పనులు ప్రవేశపెట్టారు. అయితే చేసిన పనులకు ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. హాలహర్వి మండలంలో 10 వేల జాబ్‌కార్డులు ఉన్నాయి. గత ఏడాది జూన్ నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు ప్రవేశపెట్టారు. అయితే చేసిన పనులకు ఇంతవరకు కూలీలకు వేతనాలు రాకపోవడంతో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు. పనులు చేసి ఆరు నెలలు గడుస్తున్నా వేతనాలు అందకపోతే ఎలా బతకాలని ఉపాధి కూలీలు వాపోతున్నారు. మండలంలో దాదాపు 12 వేల మందికి పైగా ఉపాధి పనులకు వెళ్తున్నారు. జూన్ నుంచి ఉపాధి పనులకు వెళ్తున్నారు. అప్పటి నుంచి రెండు వారాల వేతనం తప్పా మిగతా ఆరు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆరు నెలల వేతనాలు ఇవ్వకపోవడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ ఉపాధి వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

– ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించిన కూలీలు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ గూళ్యం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు శుక్రవారంనాడు ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. గత ఏడాది జూన్ నెల నుంచి తమకు వేతనాలు రావడంలేదని కూలీలు ఎంపీడీఓ ముందు వాపోయారు. ఆరు నెలలుగా వేతనాలు అందకపోతే ఎలా బతకాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.

**వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటాం– ఎంపీడీఓ వరలక్ష్మి**



ఉపాధి హామీ వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటాం. మండల వ్యాప్తంగా జూన్ నుంచి ఉపాధి హామీ పథకం వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఉపాధి కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సకాలంలో పెండింగ్ వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

# ఉల్లి రైతులకు ఊరటిచ్చిన.. కూటమి ప్రభుత్వం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రైతులు పండించిన పంటలకు క్వింటాళ్లకు 1200 రూ.లుగా మార్కెట్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించారన్నారు. అంతే గాక ఈ పంటలకు పెట్టిన పెట్టుబడుల ద్వారా నష్ట పోయిన ఉల్లి రైతులను ఆదుకునేందుకు ఆ రోజు ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50వేల రూపాయలను అందజేస్తామని హామిచ్చారని గుర్తు చేశారు. ఆ మాట ప్రకారం నేడు తాను రైతుల ముంగిటకు వచ్చి పరిహారం అందిస్తున్నానన్నారు. ఇలా రైతులకు నేనున్నాను అని చెప్పుకునే విధంగా చంద్రన్న రైతులకు అండగా నిలిచారన్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా నష్ట పోయిన ఉల్లి రైతులకు 131 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. టీడీపీ హయంలోనే రైతులకు అన్ని విధాలుగా ఆదుకున్నట్లు చెప్పారు. పొగాకు,మామిడి,మెరప పంటలకు కూడా కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధరలను కల్పించిందన్నారు. ఇదే గాక ప్రతి ఏటా రైతులు పంటల సాగుకై 20వేల రూపాయలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత 18 నెలల కూటమి ప్రభుత్వం పాలనల్లో ఎన్నికలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తూచతప్పకుండా అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యావనా న్నరు. అంతే గాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలను ఎంతో ఉపయోగించుకుంటున్నారన్నారు. ఇవే గాక దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఫించన్లను కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గత వైసీపీ హయంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన నిధులను ఖాళీ చేసి సంక్షేమ పథకాలు అరకొరగా సాగించారని ఆరోపించారు. ఇలా చెప్పుకూంటు పోతే అన్ని రంగాలల్లోను కూటమి ప్రభుత్వం విజవంతం చేస్తూ ముందుకు దూసుకోపోతుందన్నారు. విద్యారంగం, ఉపాద్యాయ, పోలీసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు.

**సుజల శ్రవంతి పథకం ద్వారా కోడుమూరుకు తాగు నీటి ఇబ్బందులను తొలగిస్తాం :** కోడుమూరు ప్రజలకు శాశ్వత మంచి నీటి ఎద్దడిని నివారించేందుకు రాబోయే రోజుల్లో సుజల శ్రవంతి పథకం ద్వారా తాగు నీటిని అందించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెనాయుడు హామిచ్చారు. ఆ తరువాత ఉల్లి రైతులకు అందించే పరిహారం మొత్తాన్ని మంత్రి రైతుల ఖాతాలకు బటన్ నొక్కి పరిహారం అందించారు. ఈ సభల్లో రాష్ట్ర మంత్రి టి.జి భరత్,కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి,జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణు వర్ధన్‌రెడ్డి,పాణ్యం శాసన సభ్యులు గౌరుచరితారెడ్డి,పత్తికొండ శాసన సభ్యులు కె.యి శ్యాంబాబు,కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు,ఎమ్మిగనూరు శాసన సభ్యులు జయనాగేశ్వరరెడ్డిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి,జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె క్రిష్ణమ్మ,వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కపట్రాళ్ల బొజ్జెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా ఉమెన్ బెస్ట్ టీచర్ అవార్డుకు కె.గౌతమి ఎంపిక

**– కె.గౌతమి సేవలకు తగిన గుర్తింపు – విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గౌతమికి అవార్డు ప్రదానం – కె.గౌతమికి అభినందన**




**ఆదోనిటౌన్, జనవరి 03, ప్రభాతవార్త;** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే జయంతిని పురస్కరించుకుని సౌత్ ఇండియా ఉమెన్ బెస్ట్ టీచర్ అవార్డును ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని మహిళా ఉపాధ్యాయులను జిల్లాకు ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేశారు. అందులో కర్నూలు జిల్లా తరపున ఆస్పరిలోని కేజీబీవీలో పనిచేస్తున్న కె.గౌతమి పీజీటీ జువాలజీ సౌత్ ఇండియా ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా స్టేట్ అవార్డును బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్, ప్రెసిడెంట్ వి.శ్రీనివాసరావు, స్టేట్ ప్రెసిడెంట్ పి.రామాంజనేయులు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కె.గౌతమి మాట్లాడుతూ తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. గౌతమి సేవలకు తగిన గుర్తింపు లభించిందని సిబ్బంది ఆమెను అభినందించారు.




# పాఠశాలల సమస్యలు పరిష్కరిస్తాం

**– టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి – ఇన్‌చార్జిని కలిసిన ఉపాధ్యాయులు**



**మంత్రాలయం, జనవరి 03, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజక వర్గంలోనిపాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్క రిస్తామని టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘ వేంద్రరెడ్డి అన్నారు. ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిని మాధవరం ఆయా పాఠశాలల ఉపా ధ్యాయులు పార్టీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భోజరాజు ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాల, శాలువాతో ఇన్‌చార్జిని సన్మానించారు. టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హెచ్‌ఎంలు రామ్మోహన్, శ్రీనివాస ఆచారి, సీఆర్‌పీలు బంగారప్ప, భీమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్య కోసం అలుపెరగని కృషి

**– రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్**



**కర్నూలు విద్య, జనవరి 3, ప్రభాతవార్త:** స్త్రీ విద్యకోసం అలుపెరగని కృషిచేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు కొనియాడారు. యూనివర్సిటి ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సెనేట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులతో కలిసి వీసీ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. భారతీయ సమాజంలో పరివర్తన కోసం అలుపెరగని కృషిచేసిన సంస్కర్తలుగా పూలే దంపతులు నిలుస్తారన్నారు. చదువుకున్న మహిళ కుటుంబంతో పాటు సమాజాన్ని సక్రమంగా నిర్వహించగలదన్న ప్రగాఢ విశ్వాసం సావిత్రిబాయి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి కృషిచేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు చేసిన కృషి అసామాన్యమని వర్సిటి రిజిస్ట్రార్ డా.జి విజయ్‌కుమార్ నాయుడు నివాళ్లు అర్పించారు. కుల మత ప్రాంతీయ విభేదాలతో పాటు లింగవివక్షకు తావు లేకుండా ప్రతిఒక్కరు ఎదగడానికి సమాన అవకాశాలు ఉండాలని అశించిన ఆ జంట దేశచరిత్రలో తమకంటూ ఒక సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారని వర్సిటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిని స్పాల్ ఆచార్య పివి సుందరానంద్ కొనియాడారు. వర్సిటి డైరెక్టర్ ఆచార్య ఆర్ భరత్, వర్సిటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్ డా.కె వెంకటరత్నం, డా.బి విజయుడు, డా.నాగచంద్రుడు, శివప్రసాద్‌రెడ్డితో పాటు వివిధ విభాగాల ఆచార్యలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక సహాయ సంచాలకులుగా మనోరంజన్ ప్రతాప్



**రుద్రవరం, జనవరి 3, ప్రభాతవార్త:** పశుసంవర్ధకశాఖ సహాయ సంచాల కులుగా పదోన్నతిపొంది రుద్రవరం మండల సహాయ సంచాలకులుగా మనోరంజన్ ప్రతాప్ శనివారం పూర్తిబాధ్యతలు చేపట్టారు. గతంలో రుద్రవరం సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న సుబాన్ బాష పదోన్నతిపై బదిలీకావడం తో ఆస్థానంలో సంబంధిత ఉన్నతాధికారులు మండల పరిధిలోని ఎర్రగుడి దిన్నె పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న మనోరంజన్ ప్రతాప్‌కు రుద్రవరం మండల సహాయ సంచాలకులుగా పదోన్నతి కల్పిస్తు ఉన్నతాధికారులు అదేశాలు జారీచేయడంతో శనివారం ఉప సంచాలకులు రమణయ్య ఆధ్వర్యంలో బాధ్యతలు తీసుకున్నారు. అయాశాఖలకు చెందిన పలువురు, ప్రభుత్వ అధి కారులు మండలంలోని పశువైద్యాధికారులు, శ్రేయోబిలాషులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**చాగలమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని చింతలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బ రాయుడు ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత స్వాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి సావిత్రిబాయి పూలే ఆమె ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులను బాల బాలికల విద్యకోసం ఆమె చేసిన కృషిని తెలిపారు. అనంతరం స్థానిక పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు సబ్బలక్ష్మమ్మ, వెంకటేశ్వరీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీడీ దాదాపీర్, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, జాకీర్, లింగమూర్తి, నాగేశ్వర్‌రెడ్డి, సుభానందరెడ్డిలు పాల్గొన్నారు.

# మేలైన యాజమాన్య పద్దతులలో అధిక దిగుబడులు



**రుద్రవరం, జనవరి 3, ప్రభాతవార్త:** రైతులు మేలైన యాజమాన్య పద్దతులు పాటిస్తే అధికదిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారిని బి సుమతి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మన్నపల్లె గ్రామంలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె రబీ సీజన్‌కు సంబంధించి తిమ్మన్నపల్లె గ్రామాన్ని ఎన్నుకోవడం జరిగిందని రైతులు పెట్టుబడి తగ్గించి మేలైన యాజమాన్య పద్దతులతో అధిక దిగుబడి సాధించే మెలకువల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. వ్యవసాయ విస్తణాధికారులు ఫహిమా తబస్సుం, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**– ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు**



**రుద్రవరం, జనవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రం తువ్వపల్లె తిప్ప సమీపంలోని ఆదర్శపాఠశాల మరియు కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు మహోనియ సామాజిక సంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ ఆమె ఆశయాలను విద్యార్థులకు వివరించామన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులందరు కలిసి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికి ఘనమైన సన్మానం నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు విద్యారంగానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వారు అన్నారు. ఇంచార్జీ ప్రిన్సిపాల్ నజియా మున్నీసా బేగం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు చేసిన సేవలు మరువరానివని ఆమె ఆశయాలను అచరణలో పెట్టడమే నిజమైన నివాళ్లు అర్పించడం అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పూలే జయంతి వేడుకలు విజయవంతం చేశారన్నారు.

# మాస్థలం మాకు ఇవ్వకపోతే పార్టీ కార్యాలయం ముందే నిరాహారదీక్ష చేస్తాం



**నందవరం, జనవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో స్థానిక లింగాయతి కాలనీ నందు పూర్వికుల నుండి ఉన్నటువంటి ఇంటిస్థలాన్ని అదే గ్రామానికి చెందిన అధికారపార్టీకి చెందిన నాయకుడు కబ్జాచేశాడని నందవరం కారుమంచి మల్లన్నగౌడ్ పత్రిక ప్రకటన ద్వారా వాపోయారు. ఆయన శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాపెద్దల నుండి సంక్రమించిన స్థలంలో కొంతభాగాన్ని మేం గృహానిర్మాణానికి వాడుకున్నామని మిగిలిన స్థలాన్ని ఖాలీగా ఉంచడంతో అక్కడున్నటువంటి ముగ్గురు వ్యక్తులు మాస్థలంపై కన్నెసి కబ్జాచేశారన్నారు. మాస్థలం మాకు స్థానిక ఎమ్మెల్యే ఇప్పించకపోతే పార్టీ కార్యాలయం ముందు నిరాహారదీక్ష చేస్తామని ఆయన తెలిపారు. నేను కూడ గతంలో స్వర్గీయ బీవీ మోహన్‌రెడ్డి దగ్గర మాట మనిషిగా పనిచేయడం జరిగిందని అయితే మాకు ఎటువంటి అంగబలం అర్ధబలం లేని దానికి వీరు మాపైకి వస్తు మమ్ములను భయపెడుతున్నారు. కాబట్టి మాకు స్థలం ఇప్పించాలని మా పెద్దల నుండి వచ్చిన ఆస్తి మాస్థలం మాకు ఇప్పించాలన్నారు. ఈవిషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని వెళ్లగా స్థానిక ఎస్ఐ తిమ్మారెడ్డి పూర్తి వివరాలు పరిశీలించిన మేరకు కేసు నమోదుచేస్తామని తెలిపినట్లు వారు తెలిపారు.

# రాష్ట్ర జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ అవిష్కరణ



**కర్నూలు విద్య, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జంగమ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివశ్రీ జెపి మల్లికార్జునయ్య, టౌన్ కమిటీ అధ్యక్షులు ఆర్ మల్లేశ్వరయ్యలు శనివారం అవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జేపి మల్లిఖార్జునయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జంగములందరు ఏకతాటిపైకి రావాల్సినటువంటి అవసరం ఉందని రాష్ట్రంలోని వీరశైవ క్షేత్రాల్లో వీరశైవ జంగంలకు ట్రస్ట్‌బోర్డుల్లో అవకాశం కల్పించకపోవడం చాల విచారకమని ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లి మన జంగమ్మయ్యల అభివృద్ధికి రాజకీయంగా తోడ్పాటు అందించాలని ఆర్డీనెన్స్‌కు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యధ్యక్షులు మాట్లాడుతూ జంగమ కుల సర్టిఫికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. జంగమ కుల సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందుతున్నవారిని ఈదఫా ఖచ్చితంగా నిలువరిస్తామన్నారు. సంఘం ప్రసిడెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వీరశైవ జంగమ సాంప్రదాయాలను పునరుద్దరించే దిశగా అడుగులు వేయాలని రంబపూరి పీఠాధిపతి వారిని ఆహ్వానించి ధర్మప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి ఆదోని, నంద్యాల, అనంతపురం ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర సంఘానికి మద్దతు తెలియజేస్తు శ్రీశైలానికి బయలుదేరి ఈవో, చైర్మన్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి బయలుదేరారు.

# స్టడీ మెటీరియల్ పంపిణి



**చాగలమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని ఎస్పీజీ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్యశ్రీ స్వచ్చంద సంస్థ స్టడీ మెటీరియల్ పరీక్షల సామాగ్రిని శనివారం పంపిణి చేశారు. ఈసందర భంగా పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 47 మంది విద్యార్థులకు స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకులు రంజిత్‌కుమార్, హెచ్‌ఎం నళిని ప్రియదర్శినిలు స్టడీ మెటీరియల్ పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. ప్రతిఒక్కరు కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ, సుజీవ్, సంస్థ సభ్యులు గుర్రప్ప, సుబ్రమణ్యం, రామనాథ్‌రెడ్డి, మధుశంకర్ పాల్గొన్నారు.

# బిజినవేముల గ్రామంలో మంచిఇనీటి పంప్‌లో నాగుపాము



**నందికొట్కూరు,జనవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలో బిజినవేముల గ్రామంలో షాలి పహీల్వాన్ అనే వ్యక్తి ఇంటిలోని మంచి నీటి పంప్‌లో ప్రమాద వశాత్తు నాగుపాము పడిపోయింది. ఈ విషయాన్ని వారు సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ వైల్డ్‌లైఫ్ హెడ్ మహమ్మద్ ఇద్రీస్ సమాచారం ఇవ్వడంతో ఆయన నాగుపామును పట్టుకొని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతు పాములు కనపడినపుడు కాటుకు గురి కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. పాములలో కేవలం నాలుగు జాతుల పాములు మాత్రమే విషపూరితమైనవి అని నాగుపాము, కట్లపాము, రక్తపింజరి,ఇసుకపాములు విషపూరితమైనవి అని వాటి గురించి బొమ్మలతో కూడిన పుస్తకాల ద్వారా గ్రామస్తులకు వివరించారు. పొలాలలో రాత్రుల యందు పర్యటించే సమయంలో చాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సలహాలు సూచనలు చేశారు.

# తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆలూరు,జనవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అగ్రహారం గ్రామానికి చెందిన వన్నూరు స్వామి ఆనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న తమతో పాటు 2001–01 పదవ తరగతి చదువుకున్న స్నేహితులు వన్నూరుస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. తమ వంతు సహాయంగా రూ.22 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యలకు అందజేశారు.

# సి.ఎం.రిలీఫ్ పండ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**పత్తికొండ,జనవరి 3,ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ పంపిణి చేశారు. శనివారం పత్తికొండ పార్టీ కార్యాలయంలో మొత్తం 53 మందికి రూ.30.4 లక్షలు విలువైన చెక్కులను పంపిణి చేశారు. వారు సి.ఎం.నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కేఈ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతు పేద వారు ఆనారోగ్యానికి గురి అయితే సి.ఎం.చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని, ఎన్.టి.ఆర్.వైద్య సేవ వర్తించని వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నారన్నారు.

# పల్లెలపై మంచు దుప్పటి



**ఆలూరు,జనవరి 3,ప్రభాతవార్త:** ఆలూరులో శనివారం తెల్లవారుజాము నుంచి రహాదారులపై విపరీతమైన మంచుతో దట్టంగా కమ్ముకోవడంతో మంచు దుప్పటిలా కప్పేసింది.ప్రధాన రహాదారులో వాహానాలు ఎదరు పడిన కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఉదయం వివిధ పనుల మీద బయలు దేరిన థ్విచక్రవాహాన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచు తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఎక్కడి వాహానాలు అక్కడే నిలిచి పోయాయి. ప్రజలు భయటకు వచ్చేందుకు భయపడి ఇళ్ళకే పరిమితమయ్యారు. పంటలపై ఈ మంచు ప్రభావం ఎలా ఉంటోందననే ఆలోచనలతో రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం ఒక Čసారిగా మారిపోవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# తంగరడోన తలారి నారాయణ మృతి



**ఆస్పరి,జనవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామానికి చెందిన తలారి నారాయణ(32) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో మండల తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తహాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్.ఐ.రంగస్వామి, వీఆర్వో రామాంజనేయులు, తంగరడోన గ్రామానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు, అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ పరంగా రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. వీఆర్ఏల సంఘం మండల నాయకులు మొక్కన్న, నల్లారెడ్డి, ఉసేని, రామకృష్ణ, బీరపప, నాగరాజు పాల్గొన్నారు..

# వైభవంగా ఉరుసు మహోత్సవం



**తుగ్గలి,జనవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామంలో కొలువైన శ్రీశ్రీ హాజరత్ సయ్యద్ షా మస్తానయ్యస్వామి 11వ ఉరుసు మహోత్సవం అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో శనివారం జరిగింది. టిడిపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, వీరశైవ లింగాయత్ సాధికారిక రాష్ట్ర సభ్యుడు బాదాడ కౌశిక్‌కుమార్, బాదాడ కార్తీక్.లు కుటుంబ సమేతంగా మేళతాళాలతో దర్గాకు వెళ్ళి స్వామివారిని దర్శించుకొనిప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. కొలచిన వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీశ్రీ హాజ్రత్ సయ్యద్ షా మస్తానయ్య స్వామి ఆశీస్సులు ప్రజలకు మెండుగా ఉండాలని ప్రార్థన చేయడం జరిగిందని వారు తెలిపారు, కడమకుంట్ల, పక్కీరప్ప, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారం



**తుగ్గలి, జనవరి 3,ప్రభాతవార్త:** రీ సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహాసిల్దార్ రవి తెలిపారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి, రాంపురం గ్రామాలలో రీ సర్వే పనులను గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు బాలన్న, మిద్దె వెంకటేష్, విద్యా కమిటీ చైర్మన్ మీదే రవికుమార్, రెవెన్యూ అధికారులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు, ఈ సంధర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతు భూ రీ సర్వేతో రైతులకు మేలు జరుగుతుందని, పొలాల హద్దులను సరిచూసుకోవడమే కాకుండా అన్నదమ్ములు, ఇతరుల మధ్య ఉన్న భూ సమస్యలు సైతం నివృత్తి చేసుకోవచ్చని, భూ హాక్కు ఏర్పడుతుందన్నారు. రైతులు తమ పొలాల వద్దకు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు, రెండు పోటోలు, బ్యాంక్ ఖాతా నెంబరు, జిరాక్స్, పోన్ నెంబరు తీసుకొని వచ్చి అధికారులకు సహాకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వో కాశీ రంగస్వామి, సాగునీటి సంఘం అధ్యక్షుడు గుంత రంగస్వామి, సచివాలయ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం మరియు క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎం.పి.

**నందికొట్కూరు,జనవరి 3,ప్రభాతవార్త:** ఈ నెల 4వ తేదీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి జన్మదిన సంధర్భంగా భాను టీం మరియు ఐ.ఆర్.టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు మరియు రక్తదాన శిబిరాన్ని ఎం.పి.డాక్టర్. బైరెడ్డి శబరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శనివారం స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానిక హాజరయిన ఎం.పి.కి అభిమానులు, నాయకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు రక్తదానం చేయడం అంటే ఓ ప్రాణిని నిలబెట్టడమేనన్నారు. క్రికెట్ పోటీలను క్రీడాకారులు స్నేహా పూరిత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్య కళాశాలలో నెలకొన్న సమస్యలను ఎం.పి.కి వివరించారు. ప్రధానంగా సీసీ రోడ్లు, విద్యార్థులకు త్రాగునీరు పా ్లంట్ మరమ్మత్తు, వంటి వాటిని పరిష్కారించాలని కోరారు. దీనిపై ఎం.పి. సానుకూలంగా స్పంధించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎం.పి. స్వగృహంలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్‌నాయుడు, కౌన్సిలర్ చాంద్‌బాష, కో–ఆప్షన్ మెంబరు గఫార్, టిడిపి నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొనా న్నరు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యం – రాజముద్రతో పట్టాదారు పాసుబుక్కుల పంపిణి**



**కొత్తపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన శనివారం కొత్తపల్లె మండలం నందికుంట గ్రామంలో తహశీల్దార్ ఉమా రాణి ఆద్వర్యంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయన మండల పరిధిలోని గోపవరం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గోకులం షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నందికుంట గ్రామంలో జరుగుతున్న పట్టాదారు పాసుబుక్కు కార్య క్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల సమస్యలు పరిష్కరించేవిధంగా కృషిచేస్తామన్నారు. రైతుల పాసు బుక్కుల మీద ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఫోటోకు విముక్తి కలిగించి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను రైతులకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి రీ సర్వే పేరుతో రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఎన్నికల సమయంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతుల పాసుబుక్కుల మీద పొలంలో వున్న నంబర్ రాళ్ళమీదు ఫోటోలు తొలగించి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులు రైతులకు ఇస్తామని హామి ఇచ్చి ప్రభుత్వం ఏర ్పడ్డాకు ఆ హామిని నేరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. చుక్కల భూముల సమస్యలకు ఆర్డీఓ స్థాయి నుంచి కలెక్టర్ స్థాయిలోనే పరిష్కారం చేసేందుకు ప్రభుత్వంప్రత్యేక చర్యలు తీసుకుంటుం దని రైతులు అందోళన చెందవద్దన్నారు. రైతుల అన్నిసమస్యలను ప్రభుత్వం పరిష్కరించేవిధంగా కృషిచేస్తుందన్నారు. అనంతరం ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులు పంపిణిచేయడం శుభపరిణామం అన్నారు. రైతులకు రెవిన్యూ అధికారులు ఎప్పుడు అందు బాటులో ఉండి సేవలందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఏపీడీ ఏసుదాసు, టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, టీడీపీ మండల నాయకులు జహరులా ్ల, బుచ్చిరెడ్డి, మండల మాజీ కన్వీనర్లు చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ మండల నాయకులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎన్‌సీసీ క్రమశిక్షణకు మారుపేరు

**– ఏర్పాట్లను పరిశీలించిన ఎన్‌సీసీ కమాండర్**



**ఆదోనిలీగల్, జనవరి 03, ప్రభాతవార్త;** ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ క్రాఫ్ట్ ్స) అంటేనే క్రమశిక్షణకు మారుపేరని కర్నూలు-1 ఆంధ్ర ఎన్‌సీసీ యూనిట్ అధికారి కమాండ్ కెప్టెన్ భీమన్యుఅరుణ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌ఎంహెచ్ పాఠశాలలు, ఎన్‌సీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఈనెల 25న ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ పరీక్ష ఆర్ట్స్ కళాశాలలో ఉంటుందన్నారు. ఎన్‌సీసీ అంటేనే కీలక మైనదని, విద్య, ఉద్యోగ రంగాల్లో కూడా భవిష్యత్‌కు బంగారుబాట వేస్తుందన్నారు. ఎన్‌సీసీ ద్వారా చాలా రిజర్వేషన్లు లభిస్తాయన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఫయాజుద్దీన్, ఎన్‌సీసీ అధికారి ఎం.అనిల్‌కుమార్, సీటీఓ సురేష్, కర్నూలుకు చెందిన రాజశేఖర్‌రెడ్డి, అవల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**ఆదోనిలీగల్, జనవరి 03, ప్రభాతవార్త;** పట్టణంలో డా.టి.సుధాకర్ బాబు ఈఎన్‌టీ క్లీనిక్‌లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించారు.ఆదోని, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఈ శిబిరానికి భారీ సంఖ్యలో రోగులు తరలివచ్చి వైద్య చికిత్సలు చేయించుకున్నారు. డాక్టర్ సుధాకర్‌బాబు చెవి, ముక్కు, గొంతు చికిత్సలు నిర్వహించారు. సేవా దృక్పథంతోనే ప్రజలకు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. తమ క్లీనిక్‌లో పేద ప్రజలకు రాయితీలు కూడా ఇస్తున్నామన్నారు. పేద ప్రజలు తమ క్లీనిక్‌లో ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళలకు ఆదర్శం.. సావితిభ్రాయిపూలే..



**హొళగుంద, జనవరి 03, ప్రభాతవార్త;** మహిళలకు సావితిభ్రాయిపూలే ఆదర్శ మని బహుజన ఎండీ దుర్గాప్రసాద్, ఎంఈఓ-2 కబీర్‌సాబ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిబారాణి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎంపీడీఓ కార్యాలయం, జెడ్పీ హైస్కూల్‌లో బహుజన టైమ్స్ ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే 195వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ సావిత్రిభాయిపూలే మహిళలకు ఒక ఆదర్శమని, ఆమె చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. స్త్రీలు అణగారిన వర్గాలు చదవ కూడదని ఆనాడు సామాజిక ఆంక్షలు ఉన్నా వాటిని పారద్రోలి, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప నాయకురాలు సావిత్రిభాయిపూలే అని చెప్పారు. ఎందరికో విద్యనందించారన్నారు. ఆమె విద్యాసంస్థలను స్థాపించి స్వయంగా బోధన చేస్తూ తీవ్ర అవమానాలు ఎదుర్కొందన్నారు. అయినప్పటికీ విద్యనే విముక్తికి మార్గమని నమ్మిన ఆమె అక్షరాస్యతతో పాటు విమర్శరాత్మక ఆలోచనలు ప్రోత్సహించిందన్నారు. ప్రతిఒక్కరూ సావితిభాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం 52 మంది మహిళా ఉపాధ్యాయులకు పూలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిదానంద, బీసీవై పార్టీ అద్వకేట్ అర్జున్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిబారాణి, ఎంపీపీ తనయుడు ఈసా, హెల్త్ ఆఫీసర్ సీహెచ్ఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**– సావిత్రిభాయి సేవలు మరువలేనివి....**



సావిత్రిభాయి సేవలు మరువలేనివని సిద్దార్థ పాఠశాల కరస్పాండెంట్ చిదానంద, దళిత నాయకులు అరుణ్, మల్లయ్య, భాస్కర్, నాగేంద్ర, చిన్నహ్యాట ప్రకాష్‌లు అన్నారు. ఈ మేరకు శనివారం సిద్ధార్థ పాఠశాలలో కరస్పాండెంట్ చిదానంద, బాలాజీ పెట్రోల్ బంకులో దళిత నాయకులు అరుణ్, మల్లయ్య, భాస్కర్, నాగేంద్ర, చిన్నహ్యాట ప్రకాష్‌ల ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే 195వ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే గజ్జహళ్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కెంచెప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబుకు కృతజ్ఞతలు

**వెల్దుర్తి, జనవరి 3, ప్రభాతవార్త :** డోన్ డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు డోన్ నుంచి వెల్దుర్తి, రామళ్లకోట, సిద్దనగట్టు,యంబాయికి వెళ్లే బస్సు సర్వీసును ఆర్టీసి అధికారులు పునఃప్రారంభించారు. గత ప్రభుత్వంలో ఈ సర్వీసును అధికారులు నిలిపివేయడంతో అటుగా వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. రామళ్లకోటకు చెందిన తెదేపా నాయకులు శశికళాధరప్ప(శశి)పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే సహకారంతో బస్సు సర్వీసు ప్రారంభమ య్యింది. దీంతో పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబుకు గ్రామస్తులు,విద్యార్థుల తల్లితండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



**వెల్దుర్తి, జనవరి 3, ప్రభాతవార్త :** విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఎంఇఓ-1 ఇందిర అన్నారు.వెల్దుర్తి పట్టణంలోని శ్రీ సత్యసాయి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలను శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులను వారి గదిలో వెళ్లి ఆమె పలకరించారు. మీరు బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కరస్పాండెంట్ రమణయాదవ్,హెచ్‌ఎం గఫూర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు తెలుగు సాంప్రదాయానికి ప్రతీక



**చాగలమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:** ముగ్గులు తెలుగు సాంప్రదాయానికి ప్రతీక అని ఎంఈవోలు అనురాధ, న్యాయంతుల్లా అన్నారు. శనివారం చాగలమర్రి పట్టణంలో చైతన్యభారతి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సందర్భంగా కరస్పాండెంట్ మల్లిఖార్జున ఆద్వర్యంలో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీలకు ముఖ్య అతిథులుగా హాజరయిన ఎంఈవోలు ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన పవిత్రకు ప్రధమ బహుమతి రూ.2 వేలు, ద్వితీయ బహుమతి మేరి ప్రసన్నకు, రూ.1000లు తృతీయ బహుమతి విజయరాణికి రూ.500లు బహుమతి అందజేశారు. ముగ్గల పోటీల్లో పాల్గొన ్న ప్రతిఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఏవో చంద్రకళ, ప్రిన్సిపాల్ చంద్రమౌలి, హెచ్‌ఎంలు రఫీ, బాలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాడిపరిశ్రమ అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం

**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు, జనవరి 3, ప్రభాతవార్త:** పాడిపరిశ్రమ అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. తుమ్మలూరు గ్రామంలో రైతు జి వెంకటేశ్వర్‌రెడ్డి గోకులం షెడ్డును ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పాడిపరిశ్రమకు టీడీపీ ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తు గోకులం షెడ్లును మంజూరు చేయడం జరుగుతుందని రైతులు షెడ్ల ద్వారా పాడిపరిశ్రమను అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ దాసు, ఏపీవో జయంతి, సర్పంచ్ వరప్రసాద్‌రావు, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, కృష్ణయ్య, శివశంకర్ స్వామి, ఉపేంద్ర, వివిధ శాఖల అధికారులు ఏవో మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటి ఎంపీడీవో సులోచన, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పక్కిరప్ప తాత ఆరాధనోత్సవాలు

**– వేడుకలకు హజరైన వైసీపీ నేత కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి**



**కోడుమూరు,జనవరి 3,ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో మూడవ శ్రీ పక్కిరప్ప తాత ఆరోధనోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి హజరై స్వామి సన్నిధిలో శ్రీ పక్కిరప్ప తాతకు ప్రత్యేక పూజలు గావించారు. ఉదయం 5.00 గంటల నుంచి తాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ ఉత్సవాలు ఉదయం నుంచి రాత్రి వరకు సాగాయి. తాత భక్త బృందం వారి ఆధ్వర్యంలో సాగిన ఆరాధనోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో ఇక్కడకు వచ్చి తాతార్యులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. అదే విధంగా శ్రీ వల్లెలాంబ దేవి ఆలయంలో కూడా నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. భక్త బృందం వారు భక్తులకు అన్న ప్రసాద వితరన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ భక్త నిర్వాహకులు బరుసు రఘునాథ్‌రెడ్డి,స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ఏకీకృతకుటుంబసర్వేను పరిశీలించిన ఎంపిడిఓ సుమిత్రమ్మ



**పగిద్యాల, జనవరి 3,ప్రభాతవార్త :** పగిద్యాల మండలం నె హ్రూనగర్ సచివాలయం -2 లో నిర్వహిస్తున్నా ఏకీకృత కుటుంబ సర్వేను మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ శనివారం పరిశీలించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి కూడాను ప్రతి ఇంటింటికి వెళ్లి ఇంట్లో ఉన్న అందరి కుటుంబ సభ్యులతో బయోమెట్రిక్ వేయించాలన్నారు. వారి కుటుంబానికి సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని తెలుసుకొనుటకు భవిషత్తులో కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన క్లస్టర్ ప్రకారం ఈనెల చివరినాటికి ఏకీకృత కుటుంబసర్వేపూర్తి చేయాలనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ సిబ్బంది సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తుంది



**పగిద్యాల, జనవరి 3,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుందనీ మండల అధ్యక్షులు వేదవ్యాస్ అన్నారు. శనివారం స్థానిక మండల విద్యాశాఖాధి కార్యాలయం ఆవరణంలో మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, యం.మురళీమోహన్‌రెడ్డిల చేతులమీదుగా 2026 యుటిఎఫ్ క్యాలండరు, డైరీని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా యుటిఎప్ మండల అధ్యక్షులు వేదవ్యాస్ మాట్లాడుతూ 2023లో నాడు - నేడు కింద చేపట్టిన పనులుచేయించిన ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యయులకు 15 ఈఎల్స్‌లు ఎవరికైనా ఎస్ఆర్‌లో నమోదు చేయకుంటే చేయించవలసిందిగా ఎంఈఓలను వేదవ్యాస్ కోరారు. ఉపాధ్యాయుల సర్వీసు విషయాలకు సంబంధించి అన్ని జీవోలు డైరీలోఉన్నాయన్నారు. ఏపి యూటిఎఫ్ నాయకులు రంగస్వామి, మల్లికార్జున, షంషూర్‌ఖాన్, దేవానంద్, హరికుమార్, కన్నబాబు, బాలమద్దిలేటి, మధుకుమార్, రమణమ్మ, ఉషారాణి, కవితాబాయి, ఎంఆర్‌సిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే



**పగిద్యాల, జనవరి 3, ప్రభాతవార్త :** భారదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే అనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. స్థానిక మండల విద్యాశాఖాదికారి కార్యాలయ ఆవరణంలో శనివారం మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి ఎంఈఓలు సుభాన్, యం.మురళీమోహన్‌రెడ్డి పూల మాలలు నివాళ్ళుఅర్పించారు. బీరవోలు ఎంపిఎస్ ప్రధానోపాధ్యాయుడు వేదవ్యాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ సుభాన్ మాట్లాడుతూ సావిత్రిబాబు పూలేకు చిన్నవయసులోనే వివాహం జరిగిందనీ, భర్త మహాత్మాజ్యోతిరావు పూలే చేత చవుకొని ఉపాధ్యాయురాలుగా శిక్షణ పొంది చదువు మాత్రమే జీవనస్థితిగతులను, కులఅసమానతలను రూపు మార్చగలదనీ భావించి ముఖ్యంగా ఉపాధ్యాయ శిక్షణపొంది, భక్త మహాత్మాజ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ చదువు కుంటే ఏదైనా సాధించగలరనీ చదువు ప్రాదాన్యతను గుర్తించి బాలికల కోసం, మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ మాట్లాడుతూ మహిళలు ఈరోజు అన్నిరంగాలలో రాణిస్తున్నారంటే అందుకు కారణం సావిత్రిబాయి పూలే అన్నారు. తాను ఉపాధ్యాయురాలుగా కొనసాగిస్తున్నానంటే సావిత్రి బాయిపూలే దయవల్ల అన్నారు. సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలనీ సమాజానికి చేసిన సేవలను ఎంఈఓ మురళీమోహన్‌రెడ్డి, షంషూర్‌ఖాన్, హరికుమార్, మధుకుమార్ కొనియాడారు. టీచర్లు రంగస్వామి, మల్లికార్జున, ఐఈఆర్‌టి రామకృష్ణయ్య, దేవానంద్, కన్నబాబు, బాలమద్దిలేటి, కవితా బాయి, ఉషారాణి, లక్ష్మి మోహన్‌దాసు, ఎంఆర్‌సిలు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి



**కోసిగి, జనవరి 3, ప్రభాతవార్త :** నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని భారతీయ నూనె గింజల పరిశోధన కేంద్రం హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్తడాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు.. శనివారం కోసిగి మండలంలోని కామనదొడ్డి గ్రామ రైతులతో వారు మాట్లాడారు..మండల వ్యవసాయఅధికారి వరప్రసాద్, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆముదం, నూనె గింజల పంటలపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ అవగాహన కార్యక్రమంలో భారతీయ నూనె గింజల పరిశోధన కేంద్రం హైదరాబాద్ నుండి ప్రధాన శాస్త్రసవేత్తలు దుర్గాప్రసాద్, డాక్టర్ సురేష్, డాక్టర్ లక్ష్మమ్మ, రాఘవేంద్ర చౌదరీలు పాల్గొని రైతులకు నూనె గింజలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ గతంలో కామనదొడ్డి గ్రామంలో నూనెగింజల పరిశోధన సంస్థఅభివృద్ధి చేసిన ఐసిహెచ్.5 అనేహైబ్రిడ్ ఆముదం వంగడాన్ని ఇవ్వడం జరిగిందన్నాఉ.. దీనిని సామూహిక ప్రదర్శన క్షేత్రం కింద ఈ గ్రామంలో సుమారు 25ఎకరాలలో ఈ ఆముదం వంగడాన్ని విత్తడం జరిగిందన్నారు..కాగా వీటిపై అంటే ఆముదం సాగు పద్దతులపై నూనె గింజల సాగుపద్దతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు రావడం జరిగిందన్నారు..ఈ పంట పద్దతిలో సాగు చేయడం 110 రోజులకే పంటకోతలు పూర్తి చేయవచ్చని అలాగే అంతర పంటలు వేయడంతో పాటు మందు పిచికారి తదితర వ్యవసాయ పనులు సులభంగాచేసుకోవచ్చని తెలిపారు..ముఖ్యంగా పంట మార్పిడిలో భాగంగా నూనె గింజల పంట సాగుతో పెట్టుబడి తక్కువ ఉంటుందని,అలాగే రైతులు మంచి ఆదాయాన్ని పొందుతారని తెలియజేసారు..ఇక రైతులు సహకరిస్తే నూనె గింజల పంటల అభివృద్ధి కోసంకోసిగి మండలంలోని ఆముదం పంట విత్తనాలు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు.. కామనదొడ్డి రైతులు గురుస్వామి, ఆంజనేయ, రామలింగ, ఈసన్న గ్రామ వ్యవసాయ సిబ్బంది మధు, హనుమంత నాయక్‌లు పాల్గొన్నారు..

## నూతన ఎస్ఐ జయప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రుద్రవరం, జనవరి 3, ప్రభాతవార్త:** రుద్రవరం మండలం నూతన ఎస్ఐ జయప్పకు టీడీపీ మండల సోషల్ మీడియా ఇంచార్జీ మొలక గుర్రప్ప శనివారం నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ జయప్పను శాలువతో ఘనంగా సన్మానించారు. మండలంలోని గ్రామాల్లో శాంతిభద్రతల పట్ల తమవంతు సహాయ సహకాలు అందిస్తానని గుర్రప్ప అన్నారు.

## ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు



**గడివేముల, జనవరి 03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో శనివారంనాడు సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ రాఘవేంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మన భారతదేశంలో సావిత్రిభాయిపూలే అని, సమాజంలో కులతత్వం పురుషాధిక్యత ధోరణలు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ సావిత్రిభాయి కేవలం జ్యోతిరావుపూలే భార్యగా మాత్రమే తెలుసు అని, కానీ సావిత్రిభాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని తెలిపారు. సావిత్రిభావి సేవలు మరువలేనివన్నారు. ఎందరో మహిళలకు విద్యాప్రధాతగా నిలిచారన్నారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన పాసు పుస్తకాల పంపిణీ



**గడివేముల, జనవరి 03, ప్రభాతవార్త;** పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కొరటమద్ది గ్రామంలో 616 కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశసనట్లు టీడీపీ యువ నాయకులు కె.సుకుమార్ ఆచారి తెలిపారు. శనివారం తహసీల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు అందించారు. టీడీపీ యువ నాయకులు కె.సుకుమార్ ఆచారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అర్హులైన రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను అందిస్తోందన్నారు. రైతులకు భూ హక్కులపై స్పష్టత ప్రభుత్వ సేవలు అందుకునే అవకాశం, రైతు భరోసాకు మరో ముందడుగు అని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ గోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**మంత్రాలయం, జనవరి 03, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం గుడి గోపురం నిర్మాణానికి స్థానిక పెద్దలు సత్యనారాయణరెడ్డి, రాఘవేణమ్మ దంపతులు శనివారం రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. గ్రామపెద్దల కోరిక మేరకు దేవాలయ గోపురం నిర్మాణంలో తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు దాతలు తెలిపారు. శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**మంత్రాలయం, జనవరి 3, ప్రభాతవార్త;** మండలంలోని 52-బసాపురం గ్రామంలో శనివారం నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. వైసీపీ మండలాధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి చేతులమీదుగా రైతులకు అందజేశారు. గ్రామంలో రీ సర్వే పూర్తి కావడంతో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 520 మంది రైతులకు గానూ 1840 ఎకరాలు భూమి ఉండగా 491 పాసు పుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు. వీఆర్వో మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య..



**వందగల్లు(కోసిగి), జనవరి 3, ప్రభాతవార్త :** జీవితంపై విరక్తి కలగడంతో పాటు చేసిన అప్పులకు వడ్డీలను కట్టలేక రామాంజనేయులు(28) అనే యువకుడు ఆత్మహత్య చేసు కున్నాడు..ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు కోసిగి పోలీసు స్టేషన్ పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన రామాంజి నేయులు అనే యువకుడు తన భార్య నాగతేజతో కలసి జీవిస్తున్నాడు..కాగా ఇంట్లో కుటుంబ కలహాలు, అంతేకాక ఈ వ్యక్తికి సరైన సంపాదన లేకపోయింది..అంతకాక చేసిన అప్పులకు వడ్డీ చెల్లించాలని అప్పుల వాళ్లు ఒత్తళ్లు చేయడంతో ఆర్థిక ఇబ్బందులు మానసిక ఒత్తడికి లోనై జీవితం పట్ల విరక్తి చెందాడు.. దీంతో గత డిసెంబరు 31వ తేదిన తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న పురుగుల మందును సేవించాడు..దీంతో అపస్మారక స్థితిలో ఉన్న రామాంజినేయులను గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయం తో చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.. అక్కడి వైద్యులు ఈయన పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అక్కడనే చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు తెలిపారు.. కాగా ఈ సంఘటనపై మృతుడి తండ్రి పెద్ద నరసప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు..



## ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవు



**వెల్దుర్తి, జనవరి 3, ప్రభాతవార్త :** ఎరువుల కృత్రిమ కొరతను సృష్టిస్తే ఆ డీలర్లపై చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష హెచ్చరించారు.వెల్దుర్తి పట్టణంలోని శ్రీ శ్రీనివాస ఆగ్రో ఏజెన్సీస్, శ్రీలక్ష్మీదత్త వెంకటేశ్వరఫర్టిలైజర్స్,ధరణి ఫర్టిలైజర్స్, శ్రీసాయి క్రిష్ణఫర్టిలైజర్స్,మనగ్రోమోర్,రేణుక ఎల్లమ్మ,రేణుకమాత ఎరువుల దుకాణాలను శనివారం మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్ బాష ఆకస్మిక తనిఖీ చేశారు.ఆయా దుకాణాలలో స్టాక్,సేల్‌రిజిష్టర్లు,స్టాక్‌బోర్డులు,లైసెన్స్‌లను పరిశీలించారు. గోడౌన్‌లలో ఉన్న నిల్వలను తనిఖీ చేశారు. ఏఓ అక్బర్‌బాష మాట్లాడుతూ యూరియాను ఈ పాస్‌మిషన్ల ద్వారానే రైతులకు విక్రయించాలన్నారు.ఎరువులను రైతులకు ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని సూచించారు. పంటసాగుకు అవసరమయ్యే ఎరువుల నిల్వలు వెల్దుర్తి మండలంలో ఉన్నాయన్నారు.ఎరువులు అవసరమైన రైతులు వారి గ్రామాల్లోని రైతుసేవా కేంద్రంలో సంప్రదించి పొందాలని ఏఓ కోరారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో నిత్యన్నదాన కార్యక్రమం



**వెల్దుర్తి, జనవరి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టుకాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరుసద్గురుసాయినాథఅయ్యప్పస్వామి ఆలయంలో శనివారం నిత్యన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆలయకమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దలు,భక్తుల సహాకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఎవరైనా ఈ సేవాకార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఆలయకమిటీ వారిని సంప్రదించాలన్నారు. భాగంగా వారు నిరుపేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ, హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహానాయుడు, తిమ్మరాజు, ఆటోరామక్రిష్ణ, బాలరాజు, రంగస్వామి పాల్గొన్నారు.

## వెల్దుర్తి బస్‌షెల్టర్‌లో అనారోగ్యంతో వ్యక్తి మృతి



**వెల్దుర్తి, జనవరి 3, ప్రభాతవార్త :** వెల్దుర్తి పాతబస్టాండ్‌లో ఉన్న బస్‌షెల్టర్‌లో శనివారం కర్నూలు చిత్తారివీధికి చెందిన బాలరాజు(38)అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు.ఇతను గత కొంతకాలంగా వెల్దుర్తి పట్టణంలో చెత్తపేపర్లను సేకరిస్తూ జీవనం చేస్తున్నాడు.పాతబస్టాండ్‌లో ఉన్న వ్యాపారులు ఇతను మరణవార్తను పోలీసులకు తెలిపారు..వారు అక్కడకు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి ఇతని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు.విఆర్వోతో ఫిర్యాదు తీసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెల్దుర్తి సిహెచ్‌సిలోని మార్చురీకి తరలించారు.


**ఖాతాదారులకు సూచన**



శ్రీ కె. సిద్ధరామయ్య గారు
NND ఏజెంట్, కెనరా బ్యాంక్, ఆదోని ఓల్డ్ టౌన్ బ్రాంచ్
రాజీనామా తేదీ: 22.12.2025

శ్రీ కె. సిద్దరామయ్య గారు, కెనరా బ్యాంక్, ఆదోని ఓల్డ్ టౌన్ బ్రాంచ్ నందు తేదీ. 01.04.1973 నుండి NND ఏజెంట్‌గా పనిచేస్తున్నారు. వారు 22.12.2025 వ తేదీన పదవీ రాజీనామా చేసియున్నారు. సదరు శ్రీ కె. సిద్దరామయ్య గారి NND ఖాతాదారులకు సంబంధించిన డైలీ కలెక్షన్ లావాదేవీల విషయంలో ఎలాంటి అభ్యంతరములు ఉన్ననూ నేటి నుండి 30 రోజులలోగా కెనరా బ్యాంక్, ఆదోని ఓల్డ్ టౌన్ బ్రాంచ్ మేనేజర్ గారిని సంప్రదించవలయును. అలా నేటినుండి 30 రోజులలోగా సంప్రదించని యెడల శ్రీ కె. సిద్దరామయ్య గారి NND ఖాతాదారులకు, బ్యాంకుకు ఎలాంటి లావాదేవీలు జరుపబడవు అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సం/- ఛీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్,
ఆదోని ఓల్డ్ టౌన్ బ్రాంచ్, ఫోన్: 9440905408 & 7780597963

# విద్యుత్ సరఫరాపై జిల్లా స్థాయి సమీక్ష

**: విద్యుత్ అంతరాయాల తగ్గింపు, ట్రాన్స్ఫార్మర్ వైఫల్యాల నివారణపై ఆదేశాలు**
**: పీఎం సూర్యఘర్ ద్వారా సోలార్ ఏర్పాటు పై ప్రజల్లో అవగాహన**



**కర్నూలు, జనవరి 03 , ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా విద్యుత్ భవనంలో శుక్రవారం జిల్లా విద్యుత్ అధికారులతో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. ప్రదీప్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించి, ట్రాన్స్ఫార్మర్ల వైఫల్యాలను నియంత్రించడం ద్వారా వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పెంచేందుకు అధికారులు, సిబ్బంది అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ ప్యానెల్ల ఏర్పాటు ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకునేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే భద్రత ప్రమాణాలపై నిరంతర ప్రచారం నిర్వహించి విద్యుత్ ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు ప్రతి సెక్షన్ అధికారి తమ పరిధిలో నెలకు రెండు అదనపు లైన్ల నిర్మాణం చేపట్టి వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని, ఓవర్‌లోడ్ ఉన్న 11కేవీ ఫీడర్లను బైఫర్కేట్ చేసి అదనపు ఫీడర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ పంపుసెట్లకు కనెక్షన్ల మంజూరులో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కరెంటు జనబాటలో నమోదైన విద్యుత్ లైన్ లోపాలను యుద్ధప్రాతిపదికన సరిచేసి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఎస్సీ, ఎస్టీ గృహాల సోలరైజేషన్‌ను పీఎం సూర్యఘర్ పథకం కింద మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులకు లక్ష్య నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జె. చిన్న రాఘవులు (సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్), వై.వి. మహేశ్వర్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-టెక్నికల్), బి. లత (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-ట్రాన్స్ఫార్మర్స్), టి. శేషాద్రి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-కర్నూలు టౌన్), డి.ఎన్. విజయరాజు (డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-ఎమ్మిగనూరు), సి.హెచ్. రామ్మోహన్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-ఆదోని), భాస్కర్ రావు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-కన్స్ట్రక్షన్)తో పాటు జిల్లాలోని అన్ని శాఖల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో.. కొండచిలువ కలకలం

**: కొండచిలువను పట్టుకున్న అనిమల్ ఫౌండేషన్**
**: అటవీశాఖ సహకారంతో అడవిలో విడిచివేత**



**కర్నూలు, జనవరి 03, ప్రభాతవార్త :** కర్నూల్ సిటీలోని సీతారాం నగర్ ప్రాంతంలో ఉన్న గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌లో కొండచిలువ ప్రవేశించడంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సుమారు 30 కిలోల బరువు, 14 అడుగుల పొడవు గల కొండచిలువను చూసిన ప్రజలు అప్రమత్తమయ్యారు. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ సూచనల మేరకు సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ వైల్డ్‌లైఫ్ హెడ్ మొహమ్మద్ ఇద్రిస్ ఘటన స్థలానికి చేరుకుని, జాగ్రత్తగా కొండచిలువను పట్టుకుని అడవి ప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టారు. అనంతరం పాములు కనిపించినప్పుడు కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అక్కడున్న ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కేవలం నాలుగు జాతుల పాములు మాత్రమే విషపూరితమైనవని తెలిపారు. అవి నాగుపాము, కట్లపాము, రక్తపింజర, ఇసుక పింజర పాములు. వీటిపై అవగాహన కోసం చిత్రాలతో కూడిన బుక్‌లెట్లు ప్రజలకు పంపిణీ చేశారు. విషపూరిత పాము కనిపించిన వెంటనే అక్కడి నుంచి దూరంగా వెళ్లాలని సూచించారు. పాము కాటుకు గురైతే భయపడకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. నోటి ద్వారా విషం తీసేయడం, నాటు మందులు వాడటం వంటివి ప్రభావవంతం కాదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే పాము విషానికి విరుగుడు మందు అందుబాటులో ఉంటుందని తెలిపారు. పాములు పర్యావరణానికి అత్యంత అవసరమని, వాటిని చంపడం వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్-1972 ప్రకారం శిక్షార్హమని స్పష్టం చేశారు. కొండచిలువను చంపకుండా రక్షించడంలో సహకరించిన విజయుడిని సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ అభినందించింది.

## మంత్రి బీసీని మర్యాదపూర్వకంగా కలిసిన.. సిఐ, ఎస్సైలు



**నంద్యాల జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి**
మంత్రికి పుస్తకాలు, పెన్నులు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పోలీసు అధికారులు.. అనంతరం నియోజకవర్గంలో శాంతి భద్రతల అంశంపై పోలీస్ అధికారులను ఆరా తీసి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గంలో ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని, శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరించాలని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే సామాన్యులకు అండగా నిలవాలని సూచించిన మంత్రి.

## జీజీహెచ్ ఎమర్జెన్సీ విభాగంలో మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం




**కర్నూలు హాస్పిటల్ జనవరి 3 ప్రభాతవార్త**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగంలో రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే వైద్య సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలు, ఎమర్జెన్సీ ట్రీఆజ్ విధానం, ప్రాథమిక చికిత్స, అత్యవసర చికిత్సలు, రోగుల సురక్షిత తరలింపు విధానాలపై ప్రాక్టికల్ డెమోతో శిక్షణ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. లక్ష్మీబాయి, డా. నాగేశ్వరరావు, డా. వెంకటరమణ, ప్రొఫెసర్ డా. జయరాం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివ బాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, ఎమర్జెన్సీ వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

## టైటిల్‌లీడ్ యాక్టు రద్దుతో రైతుల్లో ఆనందం



**కొత్తపల్లె, జనవరి 3, ప్రభాతవార్తః**
టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు ఇచ్చిన మాట ప్రకారం టైటిల్‌లీడ్ యాక్టును రద్దుచేసి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణి చేయడం జరుగుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని తుమ్మలూరు గ్రామంలో రీసర్వే అనంతరం రైతులకు గ్రామంలో 59 పాసుపుస్తకాలు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టైటిల్‌లీడ్ యాక్టు తెచ్చి రైతుల భూముల పాసుపుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి ఫోటోలు వేయించుకున్నారని విమర్శించారు. అలాంటి దుశ్చర్యకు టీడీపీ ప్రభుత్వం స్వస్తి పలికి పాసుపుస్తకంపై రాజముద్రతో రైతుల పొలాలకు రైతులే యజమానులుగా నూతన పాసుపుస్తకాలు ఈప్రభుత్వంలో పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పఠాన్ బాబు, సర్పంచ్ వరప్రసాద్‌రావు, డిప్యూటి ఎంపీడీవో తిరుపాలు, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రామకృష్ణ, శివరామయ్య, నాయిని కృష్ణయ్య, యేసేపు, నాయిని ఉపేంద్ర, శివశంకర్ స్వామి, వివిధ గ్రామాల నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు,సంక్షేమం,అభివృద్ధి కోసం



## కూటమీ అహర్నిశం కృషి

**గోనెగండ్ల,జనవరి,3,ప్రభాతవార్త :**
రైతు సంక్షేమం,అభివృద్ధి కోసం కూటమీ ప్రభుత్వం అహర్నిశం కృషి చేస్తుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని కున్నూరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్ తన ఇష్టారాజ్యంగా రైతుల జీవితాలతో చెలగాటం అడాడని అన్నారు.జగన్ బొమ్మతో హక్కుల పత్రాలు(పట్టాదారుపాసుపుస్తకం),సర్వే రాళ్లపై కూడా జగన్ తన బొమ్మను వేసుకొని తుగ్లక్ పాలన చేశాడని విమర్శించారు. కార్యక్రమంలో తహశీల్ధార్ రాజేశ్వరి,ఎంపీడీవో మణి మంజరి, టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, నజీర్ సాహెబ్,రామాంజినేయులు,తిమ్మారెడ్డి,గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి,మండల ప్రధాన కార్యదర్శి రమణచౌదరి,

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.. : ఎమ్మెల్యే బివి

**: రేఖా నర్సింగ్ హోం ను ప్రారంభించిన ఎమ్మెల్యే బివి..!**



**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 03, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని పెద్ద పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేఖా నర్సింగ్ హోమ్ వైద్యుల ఆహ్వానం మేరకు టిడిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బివి. జయనాగేశ్వర రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బాపట్ల చంద్ర శేఖర్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా రేఖా నర్సింగ్ హోం వైద్యులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ రేఖా సింధూరి పూలమాల వేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి చిత్రపటాని అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, చికిత్స విధానాలపై నిర్వాహకులతో వివరంగా చర్చించడం జరిగింది. ఎమ్మిగనూరు పట్టణానికి తోడు నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల నుంచి ఎక్కువగా నిరుపేద ప్రజలు వైద్య చికిత్సల కోసం పట్టణానికి వస్తుంటారని, అటువంటి వారికి వెసులుబాటుగా, అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. ప్రజలు డాక్టర్లను దైవాంశ సంభూతులుగా భావిస్తారని, వైద్య వృత్తి సేవాభావంతో కూడిన



మహత్తర బాధ్యత అని తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, మానవతా దృక్పథంతో సేవ చేయాలని ఆకాంక్షించారు. రేఖా నర్సింగ్ హోమ్ ద్వారా ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై.. సమీక్ష సమావేశం

**శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 3, ప్రభాతవార్త:**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 11 రోజులపాటు జరుగునున్న నేపథ్యంలో శనివారం నాడు పరిపాలన సమావేశ భవనములో శ్రీశైల దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం కు దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకు లు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మరియు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో,ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను కూలంకుషంగా చర్చించారు.ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాలు కూడా ఇప్పటికే రూపొందింపజేసుకున్న ప్రణాళికను అనుసరించి ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8న ప్రారంభమవుతున్నప్పటికీ భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అదేవిధంగా పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ



పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు.ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోట కూడా అవకాశం మేరకు 20 నుండి30 శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు.పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాస ద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అటవీశాఖ వారి సహకారంతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్‌పెండాల్స్, షామియానాలు మొదలైనవాటిని వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలన్నారు.వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.రోజువారి నీటిసరఫరా సామర్థ్యాన్ని, బ్రహ్మోత్సవాలలో క్షేత్రానికి వచ్చే భక్తులరద్దీని బేరీజు వేసుకుంటూ తగు ముందస్తు జాగ్రత్తలో నీటిసరఫరా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు.గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి, ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం లడ్డు ప్రసాదాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి తగినన్నీ లడ్డు ప్రసాదాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వున్న కౌంటర్లకు అదనంగా మరో 20 లడ్డుకౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 30 లడ్డు ప్రసాదాలకౌంటర్లు అందుబాటులో ఉంచాలన్నారు.

# నలభైఏళ్ల టీడీపీ కలను సాకారం చెయించా

**- జిల్లా కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి**
**కోడుమూరు,జనవరి 3, ప్రభాతవార్త ః**
కోడుమూరు అసెంబ్లీ గడ్డపై తెలుగుదేశం పార్టీ కన్న కలలను తాను సాకారం చేయించి ఇక్కడ పసుపు జెండాను ఎగుర వేయించానని జిల్లా కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కోడుమూరులో జరిగిన రైతుల సభల్లో ఆయన ప్రసంగించారు. నలభైఏళ్లుగా తాను తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలల్లో పార్టీని ముందుకు తీసుపోతూ పార్టీకి వెన్నుదున్నుగా పనిచేశానని గుర్తు చేశారు. ఆ నమ్మకంతోనే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ స్థానంతో పాటు కర్నూలు పార్లమెంట్ స్థానంకూడా గెలిపించుకున్నామని ధీమా వ్యక్తం చేశారు. తాను నిరంతరం పార్టీకి విధేయునిగానే పనిచేస్తూ వచ్చానని,ఏనాడు పార్టీకి వెన్నుపోటు పొడిచే రాజకీయాలకు పాల్పడలేదని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో పలు సార్లు తెలుగుదేశం పార్టీ హయంలో కూడా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నానని గుర్తు చేశారు. తనకు ఎంతో స్నేహపూరితమైన పరిచయం ఉన్న మంత్రి అచ్చెనాయుడుతో ఉన్న చొరువతో నేటి వరకు ఇక్కడ అభివృద్ధి పనులను చేయిస్తున్నానన్నారు. గతంలో హంద్రీనీవా కాలువ నుంచి ప్రత్యేక ఎస్కేప్ చానల్ ఏర్పాటు చేసి రైతులకు సాగు నీటిని అందించడమే గాక, కోడుమూరుకు తాగు నీటి ఇబ్బందులను గట్టెంచానన్నారు. ప్రస్తుతం తాను కెడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా కొనసాగుతున్నానని, తన పాలక వర్గంలో రైతులకు ఉపయోగపడే విధంగా పాలన సాగిస్తున్నానన్నారు. అంతే గాక కోడుమూరు మేజర్ గ్రామ ప్రజలకు శాస్వత మంచి నీటి సమస్యను పరిష్కరిస్తానని, ఈ సమస్యను పరిష్కరించాకే స్థానిక ఎన్నికలకు ప్రజల ముందుకు వస్తానని ... ఇచ్చిన హామిని నిలబెట్టుకుంటానన్నారు. ఇప్పటికే ఇక్కడి ప్రజల తాగు నీటి విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారాలోకేష్ దృష్టికి మంత్రి అచ్చెనాయుడు ద్వారా తీసుకుపోయామని ఈ మేరకు తాముచ్చిన సమస్యపై సానుకూలంగా స్పందించారని కూడా గుర్తు చేశారు. సభల్లో జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ప్రసంగించారు. కర్నూలు జిల్లాల్లో ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు రైతులు భారీ నష్ట పోయ్యారన్నారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించి ఉల్లి రైతులకు పరిహారం



అందించిందన్నారు. జిల్లాల్లో నష్ట పోయిన రైతులకు 99.91 కోట్లు ప్రభుత్వం విడుదలచేసిందన్నారు. అయితే వీటిలో ఒక్క కోడుమూరు నియోజకవర్గంలోనే 3వేల352 మంది రైతులు నష్ట పోయారన్నారు. ఈ సమావేశంలో మంత్రి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెనాయుడు,మంత్రి టి.జి భరత్,కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి,పత్తికొండ శాసన సభ్యులు కె.యి శ్యాంబాబు,ఎమ్మిగనూరు శాసన సభ్యులు జయనాగేశ్వరరెడ్డి,పాణ్యం శాసన సభ్యులు గౌరుచరితారెడ్డి,జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె క్రిష్ణమ్మ,ఆయా శాఖల అధికారులు,స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చౌడేశ్వరి దేవి రథోత్సవ వేడుకలు ..

**హాజరైన టిడిపి , వైసిపి నేతలు నాయకులు**

**పెద్దకడబూరు జనవరి 3 ప్రభాతవార్త :**



మండల పరిధిలో హనుమాపురం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి దేవి రథోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం వేలాదిమంది భక్తుల మధ్య వైభవంగా జరిగాయి అమ్మవారికి ఉదయం నుండే గ్రామస్తులు వివిధ రకాల పూజలు చేసి ముక్కలు తీర్చుకున్నారు సాయంత్రం గ్రామ పెద్ద చంద్రప్ప ఇంటి నుండి పూర్ణ కుంభము తో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు పూజారులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేలాది మంది భక్తుల మధ్య గ్రామస్తులు రథోత్సవం లాగారు రథోత్సవ వేడుకలకు టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణారెడ్డి టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి మల్లికార్జున సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు మరియు వైసీపీ యువనేత ధరణి రెడ్డి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మురళి రెడ్డి వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకుని రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ స్థానిక టిడిపి నాయకులు బీపీ ఈరన్న సొసైటీ డైరెక్టర్ ఎంజి నరసన్న రంగన్న పెద్దయ్య ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కర్నూలు అర్బన్ జనవరి 3 ప్రభాతవార్త :**
దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళల విద్య మరియు సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన తొలి తరం ఉద్యమకారిణి, ప్రముఖ రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని, ఆ మహనీయురాలికి బిర్లా గేట్ సర్కిల్ నందు ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు మరియు కర్నూల్ ఇంచార్జి ఎస్.వి. మోహన్ రెడ్డి, స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు బాటలు వేసిన విప్లవ మూర్తి అని, ఆమె చేసిన సేవలు భారత సమాజ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నగర అధ్యక్షుడు బబ్లూ, కార్పొరేటర్ సత్యనారాయణమ, భారతి, భవానీభాయ్, కమల, సీను, కటారికొండా సాయి భాష, కంటు, మధు, శివ తదితరులు పాల్గొన్నారు...

## విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

**- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**రుద్రవరం, జనవరి 3, ప్రభాతవార్తః**
మండలంలోని తిప్పారెడ్డి పల్లె సమీపంలో సుమారు రూ.2.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పనులకు శనివారం ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలం పూర్తిగా వ్యవసాయంపై అధారపడి ఉందని రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని ఆమె అన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు భూమిని ఇచ్చిన రైతులకు ఎమ్మెల్యే అఖీల ప్రియ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ సుధాకర్‌కుమార్, డిఈ శ్రీనివాసులురెడ్డి, ఏడీఈ శ్రీనివాసులు, ఏఈ రాజశేఖర్, డిప్యూటి ఎంపీడివో ప్రసాద్‌రెడ్డి, పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం, మండల టీడీపీ నాయకులు ఎలి వ రంగనాయకులు శెట్టి, ఎర్రం ప్రతాపరెడ్డి, అల్లడి చంద్రశేఖర్‌యాదవ్, బండారు బారాజుయాదవ్, పక్కీరయ్యగౌడ్, పేరూరు రామనాథ్‌రెడ్డి, బాచేపల్లె పత్తినారాయణ, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీలో మహిళా కార్యకర్తలకు అండగా.. ఎమ్మెల్యే బుడ్డా

**: ఆడపడుచులకు మాట ఇచ్చాడంటే నెరవేర్చడం వరకు వదలడు.**
**: టిడిపి పార్టీలో మహిళలకు పెద్దపీట వేయడం ఎమ్మెల్యే బుడ్డా తోనే సాధ్యం.**
**: మహిళా కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి మహిళా నాయకురాలు.**

**ఆత్మకూరు జనవరి 3 ప్రభాతవార్త :**
శ్రీశైలం నియోజకవర్గం లో మహిళల అభివృద్ధి సంక్షేమం ఆడపడుచులకు పెద్దన్నగా ఎన్నో సేవలు అందిస్తూ టిడిపి జెండా మోసిన పతి కార్యకర్తకు ప్రతి మహిళా కార్యకర్తకు అన్ని విధాలుగా ఆర్థికంగా స్వయం ఉపాధి అవకాశాలు చూపిస్తూ మహిళలలో ఎంతో చైతన్యం నింపి నేడు శ్రీశైలం నియోజకవర్గం రాజకీయాల్లో కీలకంగా మహిళలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించి మహిళ అభ్యున్నతి కోసం పాటుపడే ప్రజా అధినేత శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని అన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి మహిళా నాయకురాలు వెలగల ఉమాదేవి ఆత్మకూరు టిడిపి పట్టణ ఉపాధ్యక్షురాలు శిరీషలు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి మహిళా నాయకురాలు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కొందరు మహిళలు జీర్ణించుకోలేక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని పార్టీ కార్యకర్త మహిళలే వంకర బుద్ధితో తప్పుడు ఆరోపణలు చేస్తూ ఉండడం చూస్తూ ఊరుకునే ప్రసక్తే ఉండదని ఘాటుగా హెచ్చరించారు. నియోజకవర్గంలోని బండి ఆత్మకూరు మండలంలో జరిగిన సంఘటనపై టిడిపి మహిళా కార్యకర్తలు స్పందించారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై మహిళా కార్యకర్తలుగా టిడిపి పార్టీలో కీలకమైన రాజకీయాలు కొనసాగిస్తున్నామని అన్నారు ఆపదలో ఉన్న మహిళలకు ఎంతోమందికి ఎంతోమందికి ఆర్థిక సహాయం ఉపాధి అవకాశాలు రాజకీయంగా నిరుపేద కుటుంబం వారికి చేయూతనందించి ఎంతో మంది టిడిపి పార్టీ కార్యకర్తల మహిళలకు అండగా నిలిచిన చరిత్ర ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని కొనియాడారు. ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయాల పరిణామాల దృశ్య ఎమ్మెల్యే పై బురద చల్లే వ్యవహారం



మానుకోవాలని టిడిపి మహిళా నాయకురాలు మీడియా సమక్షంలో ఘాటుగా హెచ్చరించారు. ఆడపడుచులకు నియోజకవర్గంలో పెద్దన్నగా ఉంటూ అందరి సంక్షేమం కోసం పాటుపడే ప్రజా ప్రతినిధిని విమర్శత్మకమైన సంఘటనలు చేస్తే ఊరుకుండే ప్రసక్తే లేదని తెలియజేశారు.